జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 4-2-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 237 పేజీలు: 4 వెల : రూ.7





# నేత్రపర్వం..
# నిజరూప దర్శనం

* అర్ధరాత్రి నుంచి స్వామి వారికి క్షీరాభిషేకం
* పట్టువస్త్రాలు సమర్పించిన దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ
* అభిషేకం అనంతరం భక్తులకు సర్వదర్శనం
* ఆదిత్య నామస్మరణతో మార్మోగిన అరసవల్లి
* అర్ధరాత్రి నుంచి బారులు దీరిన భక్తులు
* కిటకిటలాడిన క్యూలైన్లు
* రద్దీగా దాతలు, వీఐపీల లైన్లు
* పాసుల కేటాయింపులో గందరగోళం
* అధికార పార్టీ నేతల తీరుపై కార్యకర్తల అసహనం
* దేవదాయ, రెవెన్యూ శాఖాధికారులపై విమర్శలు
* ఎక్కడికక్కడ బారికేడ్లతో భక్తులకు ఇక్కట్లు
* పోలీసుల పనితీరుపై ప్రశంసలు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 3 (వార్త):** రథసప్తమి వేడుక అరసవల్లి సూర్యనారాయణస్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. సోమవారం అర్ధరాత్రి దాటాక సప్తమి ఘడియల్లో స్వామి వారి మూలవిరాట్టుపై పంచామృతాల అభిషేకం జరిగింది. దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వి.వినయ్‌చంద్ స్వామి వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం మేళతాళాలతో పట్టువస్త్రాలను అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఇప్పిలి జోగిసన్యాసిరావు, ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ, ఆలయ ఈఓ వై.భద్రాజీతో పాటు వరుదు బాబ్జీరావు కుటుంబసభ్యులు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి కుటుంబసభ్యులు స్వామి వారి తొలిపూజల్లో పాల్గొన్నారు. ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలోనే అర్చక స్వాముల వేదమంత్రోచ్ఛరణలు, మంగళధ్వనుల మధ్య శాస్త్రోక్తంగా అభిషేక సేవ ప్రారంభించారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్‌తో పాటు పలాస ఎమ్మెల్యే శిరీష తదితరులు కుటుంబీకులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అర్ధరాత్రి ఒంటి గంట నుంచే సర్వదర్శనాలకు అనుమతించారు. ఉదయం 7 గంటల వరకు



క్షీరాభిషేకం, ఆ తర్వాత స్వామి వారి నిజరూప దర్శనం భక్తులకు ఇచ్చారు. రథసప్తమి నాడు స్వామి వారి నిజరూప దర్శనంతో పాటు అభిషేకాదిత్యుడిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అర్ధరాత్రి నుంచి భక్తుల రద్దీ కొనసాగింది. మంచుకురుస్తున్నా భక్తుల రద్దీ ఏ మాత్రం తగ్గలేదు. విద్యుత్ కాంతులతో అరసవల్లి ధగధగలాడింది. క్యూలైన్నీ భక్తులతో కిటకిటలాడింది.

కాగా పాసుల కేటాయింపులో కొంత గందరగోళం నెలకొంది. దేవదాయ, రెవెన్యూ శాఖల తీరుపై భక్తులు మండిపడ్డారు. అధికార పార్టీ నేతలు సైతం అసహనం వ్యక్తం చేశారు. అసలు ఎన్ని రూ.300, రూ.500లు పాసులు కొట్టించారన్నది ఏ అధికారి కూడా క్లారిటీ ఇవ్వలేదు. అరసవల్లి జంక్షన్ నుంచి సింహద్వారం వరకూ ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేయడంతో భక్తులు కొంత ఇబ్బందులు పడ్డారు. అయితే క్యూలైన్లలో తోపులాటలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ గట్టి చర్యలు చేపట్టింది. ఎక్కడికక్కడ పోలీసులు గస్తీ కాయడంతో క్యూలైన్లలో భక్తులు ముందుకుసాగారు.





## ప్రేరణ మిత్రపై అవగాహన

**పలాస, ఫిబ్రవరి 3(వార్త):** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రేరణ మిత్రపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి ప్రేరణ మిత్ర యాప్ ఉపయోగాలు తెలిపారు. ప్రొఫెసర్ అజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రేరణ మిత్ర ద్వారా విద్యార్థుల్లో విద్యనభ్యసించే పటిమ పెరుగుతుందన్నారు. శిక్షణ ఫౌండేషన్ ప్రతినిధి అప్పారావు ప్రేరణ మిత్ర పనితీరును క్షుణ్ణంగా వివరించి, విద్యార్థులతో యాప్‌ని ఇన్‌స్టాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్.దీపకుమారి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



# రైల్వే జీఎం దృష్టికి అండర్ పాసేజీ సమస్య

**-కదం తొక్కిన జనసేన**

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 3(వార్త):** ఇచ్ఛాపురం నుంచి కొలిగాం వెళ్లే మార్గంలో రైల్వే అండర్ పాస్ లేకపోవడం వలన ఆ మార్గంలో నిత్యం ప్రయాణించే వాహనదారులు, విద్యార్థులు, ఇచ్ఛాపురం చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతీ 20 నిమిషాలుకు గేటు పడటం వలన అత్యవసర సమయాల్లో ఉండి ప్రాణాలు కూడా కోల్పోయిన పరిస్థితి ఉంది. అందువలన రైల్వే అండర్ పాసింగ్ కావాలని కోరుతూ నిరసన కార్యక్రమంకు జనసేన పిలుపు ఇవ్వడం జరిగింది.రైల్వే అండర్ పాసింగ్ కొరకు ఇదివరకే ఎన్నో సార్లు జనసేన పార్టీ ద్వారా వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది,అయినా సరే ఎటువంటి పరిస్కారం చూపబడలేదు.దీంతో రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర ఫున్క్వల్ సోమవారం స్టేషన్ తనిఖీ కి రావడంతో విషయం తెలిసి ఇక్కడ సమస్య పరిస్కారం చేయాలని నిరసన ద్వారా తెలియజేయడం జరిగింది. జనసేన నాయకులు దాసరి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీగా ప్రజలు పాల్గొన్నారు. ఆటో యూనియన్ కార్ యూనియన్ మ్యాజిక్ యూనియన్, స్వర్ణభారత్ కాలేజ్, ఆదిత్య కాలేజ్, సత్యసాయి స్కూల్ విద్యార్థులు పాల్గొని నిరసన తెలిపారు. వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి పాల్గొన్నారు.ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న ఈ సమస్య పట్ల ప్రజలు పోరాటం చేస్తూ మద్దతు తెలిపారు.




# రైల్వే సమస్యలపై జీఎంతో చర్చించిన ఎమ్మెల్యే శిరీష



**పలాస, ఫిబ్రవరి 3(వార్త):** పలాస నియోజవర్గంలో రైల్వే సమస్యల గురించి జిఎంతో చర్చించిన స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష సోమవారం రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ పంక్వాల్‌తో భేటీ అయ్యారు, ఈబేటిలో పలు విషయాలు చర్చించుకున్నారు . పలాస రైల్ నిలియంలో తోపాటు నియోజవర్గం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి చర్చించారు. పెండింగ్ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాన సమస్య రైల్వే వంతెన నిర్మాణం పూర్తి చేయాలని, విభిన్న ప్రతిభ వంతులకు స్టేషన్ లో బ్యాటరీ వాహనాలు ఏర్పాటు చేయాలని, మందస, పూండి రైల్వే స్టేషన్లో హౌరా చెన్నై, విశాఖ ఎక్స్ప్రెస్, బరంపురం విశాఖపట్నం రైలులను నిలపాలని, పూరి తిరుపతి రైలును పూండిలో నిలపాలన, పూండి మరియు మందస రైల్ నిలయంలో ప్రయాణికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని. డిమాండ్లతో కూడిన పలు సమస్యలను వినతి పత్రం పరమేశ్వర్ పంక్వాల్ కి అందజేసి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఎంఎల్ఏ కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, పిరికట్ల విఠల్ , రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ, లోడగల కామేశ్వరరావు, సవర రాంబాబు, చంద్రశేఖర్ త్యాడి, సార నోములు తదితరులు పాల్గొన్నారు.

# నంది పురస్కారం అందుకున్న జానకిరామ్‌రెడ్డి

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 3(వార్త):** స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ నంది పురస్కారం రంగాల జానకి రామ్ రెడ్డి అందుకున్నారు. మాశాఖపురం నకు చెందిన ఈయన తెలుగు సాహిత్య మరియు జానపద కళా రంగం లో విశిష్ట సేవలు అందించినందుకు కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు తెలుగు వెలుగు సాహితీ వేదికజాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు- 2025 సందర్భంగా స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ నంది పురస్కారం అందజేశారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు మండలి లక్ష్మణ బాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అద్దంకి నాగరాజు కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ జాతీయ సమన్వయకర్త వేములవాడ రాధిక తుమ్మనపల్లి కళాక్షేత్రం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు.ముఖ్య అతిథులు శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్. యలమంచిలి సుజనా చౌదరి. బోండా ఉమామహేశ్వరరావు. గద్దె రామ్మోహన్ రావు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ చేతుల మీదుగా జాతీయ పురస్కారాన్ని అందజేసారు. పురస్కారాన్ని అందుకున్న జానకిరామ్ రెడ్డికి మహతి సాంస్కృతిక కళా సేవా సంస్థ కార్యవర్గం, గౌరవ సభ్యులు, కళాభారతి కళాకారుల సంక్షేమ సంఘం ఇచ్ఛాపురం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడిసిన్ వర్తకుల సంఘం ప్రధాన కార్యదర్శి, శ్రీకాకుళం వర్తకుల సంఘం అధ్యక్షులు కిల్లం శెట్టి కరుణ కుమార్ గుప్తా, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి వైశ్యరాజు మణిరాజు, జిల్లా అధ్యక్షులు సిస్టు జగం, కోశాధికారి మురళి, ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్, జోనల్ ఇన్చార్జీలు శ్రీనివాస్, అశోక్ ఇచ్ఛాపురం వర్తకుల సంఘం




ప్రతినిధులు, సభ్యులు, పలువురు జిల్లా సభ్యులు, ఇచ్ఛాపురం ఎంపీపీ బోరా పుష్ప, కారంగి మోహన్ రావు, డిసిసిబి అధ్యక్షులు నరేంద్ర యాదవ్, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు శ్యాం ప్రసాద్ రెడ్డి, మశాకపురం గ్రామ పెద్దలు, యువత, స్నేహితులు అభిమానులు అభినందనలు తెలియజేశారు.

# కళాను పరామర్శించిన మంత్రులు గుమ్మడి, కొండపల్లి





**వంగర, ఫిబ్రవరి 3(వార్త):** రాష్ట్ర టీడీపీ సీనియర్ నాయకలు మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు చీపురు పల్లి శాసనసభ్యులు కళావెంకటరావు సోదరుడు కిమిడి సత్యన్నారాయణ నాయుడు హఠాత్ మరణించిన సందర్భంగా రాష్ట్ర రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ మరియు,గిరిజన శాఖ గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర చిన్న,మధ్య తరహా పరిశ్రమల,సెర్ప్,ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మాజీ గజపతి నగరం ఎంఎల్ఏ కొండ పల్లి అప్పల నాయుడు ఆయన్ని,ఆయన కుటుంబసభ్యులనుపరామర్శించారు.సోమవారం నాడు రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి, కొండ పల్లి శ్రీనివాస్, మాజీ శాసన సభ్యులు కొండపల్లి అప్పల నాయుడులు పరామర్శించిఆయన ఆకస్మిక మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. అనంతరం కళా సోదరుడు కిమిడి సత్యన్నారాయణ నాయుడు అకాల మరణాన్ని చింతిస్తూ పరామర్శించడం జరిగింది. కిమిడి సత్యన్నారాయణ నాయుడు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.వీరితో పాటు పలు జిల్లా టీడీపీ ముఖ్య నేతలు తదితరులు పరామర్శించారు.



## పాఠశాలకు పూర్వ విద్యార్థుల సాయం

**మందస, ఫిబ్రవరి 3(వార్త):** మందస మండలం బాలిగాం గ్రామంలోని మండల మండల పరిషత్ స్కూల్లో చదివిన పూర్వ విద్యార్థులు తమ ఉదారతను చాటుకున్నారు. సొంత గ్రామానికి సొంత స్కూలుకు జీవితంలో ఉన్నత స్థితికి చేరుకున్న తర్వాత తమ ఉన్నతకి కారణమైన ప్రాథమిక పాఠశాలను మరువకుండా పూర్వ విద్యార్థులు తమ వంతు సహకారంగా స్కూలుకు స్టేషనరీలో భాగంగా 23వేల విలువ చేసే కలర్ ప్రింటర్ ను తల్లిదండ్రుల చేతులు మీదుగా బహుమానంగా మందస మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ మర్రిపాటి లక్ష్మణరావు సమక్షంలో స్కూలుకు అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గున్న సాయి, భావన సతీష్, ఆరింగి శ్రీకాంత్, వారి తల్లిదండ్రులు గున్న మాలయ్య, ఆరంగి భాస్కరరావు, స్కూల్ హెచ్ఎం బి.భారతి పాల్గొన్నారు. వసంత పంచమి కార్యక్రమంలో భాగంగా సరస్వతీ విగ్రహానికి పూజలు నిర్వహించి, సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. సుమారు 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఎస్ఎంసీ చైర్మన్ బి.స్వాతి, వైస్ చైర్మన్ బి.సునీల్, డి.సతీష్, పాపారావు, పద్మ, ఉపాధ్యాయులు రౌతు గోవిందరావు, పురుషోత్తం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆగ్నాస్త్రం కషాయం తయారీపై అవగాహన

**వంగర, ఫిబ్రవరి 3(వార్త):** మరువాడ గ్రామంలో యూనిట్ ఇన్చార్జి ఆర్నేపల్లి సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో ఆగ్నాస్త్రం కషాయం తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. మూడు కిలోల వేపాకులు ,ఒక కిలో పచ్చి మిర్చి ,అర కిలో వెల్లుల్లి పాయలు,ెండు కిలోల పొగాకు కాడలు వేరు వేరు గా దంచి కొంచం నీరు 10 లీటర్ల ఆవు మూత్రం కలిపి ఒకే పాత్ర లో వేసి పొయ్యి మీద నాలుగు పొంగులు వచ్చే వరకు మరగ బెట్టాలి. తరువాత పాత్ర దించి రెండు రోజులు వరకు వుంచాలి తరువాత వడ కట్టుకుని ఉంచాలి. దీనిని ఎకరానికి 5 లీటర్ల కషాయం పిచికారి చేయాలి. దీంతో కత్తెర పురుగు ఖచ్చితంగా నివారిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పవిత్ర, లీడ్ ఫార్మర్ శంకర్, గ్రామ రైతులు, మహిళా సంఘ సభ్యులు పాలోన్నారు.

## చారిత్రాత్మకమైన బడ్జెట్



**మందస, ఫిబ్రవరి 3(వార్త):** ప్రధాని మోడీ నాయకత్వంలో వికసిత్ భారత్ ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్ ఉందని, మధ్య తరగతి ఆదాయ వర్గాలకు ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న తీపి కబురును ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ 2025-26 బడ్జెట్ లో ప్రతిపాదించారని బీజేపీ మందస మండల అధ్యక్షుడు తెలుకుల సురేష్ అన్నారు. మందసలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రూ.12 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపునివ్వడం ఓ విప్లవాత్మక నిర్ణయమన్నారు. యువతలో నైపుణ్య అభివృద్ధి, ఉద్యోగ శిక్షణ, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చారన్నారు . సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ) ద్వారా హామీ లేకుండా ప్రస్తుతమిచ్చే రుణాన్ని రూ.5 కోట్లు నుండి రూ.10 కోట్లు కేంద్రం పెంచారని, విస్తరణ కారణంగా సుమారు కొన్ని వేల మందికి ఉపాధి లభించే అవకాశాలు ఉంటాయని తెలిపారు. అన్ని సంక్షేమ పధకాలకు నిధులను పెంచడం అభినందనీయమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## గీత కార్మికుల మద్యం షాపులకు స్పందన నిల్

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 3(వార్త):** ఇచ్ఛాపురం ప్రొహిబిసిన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గీత కార్మికులకు కేటాయించిన మద్యం షాపులకు స్పందన కరువైంది. 5వ తేదీ గడువు కాగా ఒక్క దరఖాస్తు కూడా రాలేదని సిఐ పి.దుర్గా ప్రసాద్ చెప్పారు. శ్రీశయన, గౌడ వర్గాలకు 3 షాప్‌లు కేటాయించగా 2 లక్షల రూపాయల ధరావత్తుతో దరఖాస్తు చేసుకుంటే 7న లాటరీ ఉంటుందన్నారు.

## గాంధీనగర్‌లో బోరుకు మరమ్మతులు

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 3(వార్త):** మున్సిపాలిటీ పరిధి 17 వ వార్డు గాంధీ నగర్ లో బోరు కు మరమ్మతులు చేపట్టారు. ఎన్నో ఏళ్ళు గా పనిచేయకపోవడం తో విషయం తెలుసుకున్న వార్డ్ తెలుగుదేశం ఇంచార్జి జన్నెల సంతోష్ యాదవ్ దగ్గరుండి మరమ్మతులు చేయించారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# పలాస రైల్వే స్టేషన్ అభివృద్ధిపై దృష్టి



**పలాస, ఫిబ్రవరి 3(వార్త):** రైల్వేస్టేషన్లో నాణ్యమైన ఆహారాన్ని అందించాలని రైల్వే జీఎం పరమేశ్వర్ పంక్వల్ అన్నారు. సోమవారం పలాస రైల్వే స్టేషన్లో రైల్వే ఉన్నతాధికారులతో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ౖల్వే స్టేషన్లో ప్రాంతాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఖుర్దా రైల్వే డిఆర్ఎం హెచ్ఎస్ బజ్వా, డివిజన్లో రైల్వే ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రామాలయ ప్రతిష్ఠకు కోండ్రుకు ఆహ్వానం

**వంగర, ఫిబ్రవరి 3(వార్త):** వంగర మండలంలోని ఈనెల 6 నుంచి 8 వరకు కింజంగి ఆర్ఆర్ కాలనీలో జరగనున్న కోదండ రామాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు మాజీమంత్రి రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ కు ఆర్ఆర్ కాలనీ గ్రామ పెద్దలు టీడీపీ మండలపార్టీ మాజీ అధ్యక్షులు బెజ్జిపురం త్రినాధ్ రావు రావాలని కోరారు. రాజాం లోని పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కోండ్రు మురళీ కు మహోత్సవ వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా కోదండరామ ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కమిటీ పెద్దలు బెజ్జపురం త్రినాథ్ మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన అరవెల్లి శ్రీనివాస శర్మ వేదపండితులిచే ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తా మన్నారు. ఈనెల 6న గురువారం ఉదయం 9.10 నిమిషాల నుంచి గురు స్తోత్రం ప్రతిష్ట సంకల్పం విఘ్నేశ్వర పూజతో ప్రారంభిస్తామని సాయంత్రం 4 గంటలకు ఊరేగింపు జలాధివాసం ఉంటుందన్నారు. 7న శుక్రవారం ప్రాతః కాల ఔపాశనలు సుందరకాండ పారాయణం వంటి పలు పూజలు చేస్తామన్నారు. 8న శనివారం ఉదయం 11.22 నిమిషాలకు ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని మధ్యాహ్నం 12:30 కు శ్రీ కోదండ రామ లీలా కళ్యాణం ఉంటుందని అదే రోజు మధ్యాహ్నం అన్న సమారాధన,నాటక, సాంసుకృత కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దు



**వంగర, ఫిబ్రవరి 3(వార్త):** జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సోమవారం నాడు వంగర సబ్ ఇన్స్పెక్టర్ షేక్ శంకర్ ఆధ్వర్యంలో మద్దువలస జూనియర్ కాలేజీ, వంగర హై స్కూల్, అరసాడ విలేజ్లో విద్యార్థులకు, ప్రజలకు సంకల్ప రథం ద్వారా వివిధ రకాలైనటువంటి చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, ప్రజలు తప్పులు చేసి బ్రతుకులను పాడు చేసుకోవద్దని, జీవితాలను కాపాడుకొని మంచి ఆలోచనలతో భవిష్యత్తులను బంగారు బాటలో నడుచుకొని హ్యాపీగా జీవితాలను అనుభవించాలని, లేనిపోని కేసుల్లో ఇరుక్కొని తమ భవిష్యత్తులను అంధకారం చేసుకోవద్దని, అలాగే ప్రయాణాలు చేసేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, గంజాయి, డ్రగ్స్ వంటి వాటి జోలికి వెళ్ళొద్దని, చట్టాలు కఠినంగా ఉన్నాయని, వాటిల్లో ఇరుక్కొని తమ జీవితాలను పాడు చేసుకోవద్దని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ బంగారు భవిష్యత్తును అర్థం చేసుకొని నడుచుకోవాలని, ఎలాంటి తప్పులు జోలికి పోయి జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రసాద్, పోలీసులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ అలవర్చుకోవాలి

**పలాస, ఫిబ్రవరి 3(వార్త):** ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ నేర్చుకోవాలని కాశిబుగ్గ జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్ మాస్టర్ చిన్నమనాయుడు అన్నారు. సోమవారం కవిటి మండలం జిగునాపట్టుగా గ్రామానికి చెందిన బుర్రకథ బృందం వారు విద్యార్థి మేలుకొని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటినుంచే సేవా కార్యక్రమాలు తల్లిదండ్రులు గురువులు పెద్దలు గౌరవ మర్యాదలు అలవర్చుకోవాలని అన్నారు. కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునని ఆఫీసుగా విద్యార్థులు పయనించాలని అన్నారు లోకనాథం బృందం వారి చే ప్రదర్శించిన విద్యార్థి మేలుకో అనే బుర్రకథ వల్ల విద్యార్థుల్లో ఎంతో అవగాహన కల్పించిందని అన్నారు. విశ్వనాథం, వచనం జ్యోతి, హాస్యం బాలక లోకనాథం, డోలక్ పురుషోత్తం చే ప్రదర్శించిన బుర్రకథలో భాగంగా ట్రాఫిక్ రూల్స్ పాటించడం, మంచి అలవాట్లు, క్రమశిక్షణ, మొక్కలు,విద్యార్థి జీవితం, సెల్ఫోన్ వాడకం, మరుగుదొడ్లు వినియోగం, పెద్దలను గౌరవించడం, తల్లిదండ్రులను, గురువులను గౌరవించడం, సమాజం లో మంచి నడవడిక, జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, లక్ష సాధన దిశ గా నేర్చుకోవాలని అన్నారు.



# భక్తి, శ్రద్ధలతో సామూహిక అక్షరాభ్యాస్యాలు





**మందస, ఫిబ్రవరి 3(వార్త):** శ్రీపంచమి సందర్భంగా పలు పాఠశాలల్లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా జరిగింది. భక్తి, శ్రద్ధలతో చిన్నారులకు ఓనమాలను నిర్వాహకులు దిద్దించారు. మందస మండలంలోని కుంటికోటలో గల కె.నారాయణ హై స్కూల్లో పండితుల మంత్రోచ్చరణల నడుమ, సంప్రదాయ పద్ధతుల్లో పిల్లలు తమ తొలి అక్షరాలను పలికించారు. కరస్పాండెంట్ గుంట రోహిణి, డైరక్టర్లు గుంట బుద్ధసూర్య, అరవింద్ నారాయణన్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసాన్ని ఎంతో భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. చిన్నారుల విద్యాభ్యాసంలో తొలి అడుగుగా నిలిచే ఈ విశేషమైన కార్యక్రమానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. హాజరైన అతిథులు పిల్లల భవిష్యత్తు వెలుగులా మారాలని ఆశీర్వదించారు. కార్యక్రమం ద్వారా పిల్లల్లో విద్యాప్రతిపై ప్రేమ, భక్తి ఏర్పడాలని, వారిని విద్యాభ్యాసంలో ముందుకు నడిపించడమే తమ లక్ష్యమని పాఠశాల కరస్పాండెంట్ గుంట రోహిణి, డైరక్టర్లు గుంట బుద్ధసూర్య, అరవింద్ నారాయణన్ తెలిపారు. అదేవిధంగా మందస పట్టణంలోని సూర్యోదయ స్కూల్ లో కూడా సామూహిక సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం జరిగింది. మారుమూల గ్రామాలు, మందస నుంచి సుమారు గా 80మంది పిల్లల హాజరుకాగా వేదపండితులు, పురోహితులు అధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసమును చాలా ఘనంగా నిర్వహించారు. పిల్లలకు చాక్లెట్స్, బిస్కెట్స్ పలక, బలపం పంచిపెట్టారు. సూర్యోదయ డైరెక్టర్ మోణంగి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ పిల్లి లోకేశ్వరరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని, సిరిపంచమి పండుగను విజయవంతంగా ఘనంగా నిర్వహించారు.

### యూనివర్సల్‌లో..

**మెళియాపుట్టి, ఫిబ్రవరి 3(వార్త):** వసంత పంచమి దినోత్సవం పురస్కరించుకొని చాపర లోనున్న యూనివర్సల్ పబ్లిక్ స్కూల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని సోమవారం నాడు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్ కలమట శేఖర్ తెలిపారు. సామూహిక అక్షర భాష కార్యక్రమంతో పాటు తల్లికి వందనం కార్యక్రమం సైతం నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు 150 మంది విద్యార్థులు తల్లులుతో ఈ కార్యక్రమాన్ని యూనివర్సల్ స్కూల్లో నిర్వహించడం జరిగినదని ప్రధానోపాధ్యాయులు శేఖర్ తెలియజేశారు.





**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 3(వార్త):** శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో వసంత పంచమి (సరస్వతి పూజ) వేడుకలు జరిగాయి.. స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తి రెడ్డి చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కే. సి. పూరి ఉపాధ్యాయులు సురేఖ, రోజా, పద్మజ, శాంతి, జయలక్ష్మి, పార్వతి పాల్గొన్నారు. మండలం, ఈదుపురం విద్యానికేతన్ పాఠశాలలో వసంతపంచమిని పురస్కరించుకొని సోమవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వసంత పంచమి వేడుకల్లో భాగంగా పండితుల మంత్రోచ్ఛరణాల మధ్యలో పాఠశాల కరస్పాండెంట్ మజ్జి.మార్కండేయ ఆధ్వర్యంలో 47మంది చిన్నారులతో భక్తిశ్రద్ధలతో అక్షరభ్యాసం చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది దివాకర్, రాజేశ్వరి, సంతోషి, హేమలత, చాందిని, సుధ, గౌతమి, సరస్వతి, భారతి, శ్రావణి, కవిత, గిరిజ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ సత్య సాయి విద్యా విహార్ రామకృష్ణాపురం నందు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్ చైర్మన్ రామేశ్వం రావు మాట్లాడుతూ వసంత పంచమినాడు సరస్వతి దేవి పుట్టినరోజు అని ఈ సమయంలో అక్షరాభ్యాసం చేస్తే విద్యార్థులు మేధస్సు కలిగి ఉంటారని చెప్పారు. చిన్నారులు జ్ఞాన సంపద, తెలివితేటలు మెండుగా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి శరత్, ప్రిన్సిపాల్ ప్రీతిచౌదరి, చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొనగా రిషికేష్ పురోహితులు చక్కగా పిల్లలచే అక్షరాభ్యాసం చేయించి స్వామి వారి దివ్య ఆశీస్సులు అందించారు.

**పలాస, ఫిబ్రవరి 3(వార్త):** కాశీబుగ్గ రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న శ్రీ సీతారామాలయం కాంప్లెక్స్ లో శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయం నందు సోమవారం బాలబాలికలకు వసంత పంచమి సందర్భముగా ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అక్షరాభ్యాసం అనంతరం శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శించుకునే తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 254 మంది చిన్నారులు పాల్గొన్నట్టు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. అనంతరం కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

### శ్రీ సత్య సాయి విద్యా విహార్‌లో..

శ్రీ సత్యసాయి విద్యా విహార్‌లో సామూహిక అక్షభ్యాసం వసంత పంచమి పర్వదినం సందర్భంగా



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





రథసప్తమి సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. క్యూలైన్ల లో తోపులాట చోటుచేసుకోకుండా ఎక్కడికక్కడ పోలీసులను బందోబస్తు ఉంచారు. సింహద్వారం ఎదురుగా కంట్రోల్ కమాండ్‌ను ఏర్పాటు చేసి పోలీసు అధికారులు సహాయక చర్యలు అందిస్తున్నారు.

- వార్త, శ్రీకాకుళం క్రైం

## ఉర్రూతలూగించిన

# గాయని మంగ్లీ

*అలరించిన బుర్రకథ, నృత్యరూపకాలు

*ముగిసిన సాంస్కృతిక ప్రదర్శనలు

* కేరింతలతో మోగిన ఆర్ట్స్ కళాశాల మైదానం







**శ్రీకాకుళం క్రైం, ఫిబ్రవరి 3 (వార్త):**రథసప్తమి రాష్ట్ర వేడుకగా నిర్వహిస్తున్న సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అట్టహాసంగా ముగిసాయి. ఆర్ట్స్ కళాశాల మైదానంలో విశాలమైన వేదికపై సోమవారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమం ఆద్యంతం ఆహుతులను అలరించింది. గాయని మంగ్లీ పాటలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. చివరగా క్రాకర్స్ షో తో కార్యక్రమాలు విజయవంతంగా ముగిసింది. ముందుగా సుందరంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాక్సోఫోన్ వాయిద్య ప్రదర్శన జరగ్గా, తర్వాత వరుసగా, సీతంపేట ఐటిడిఏ జానపద బుర్రకథలు, మావూడూరు సత్యనారాయణ ఆధ్వర్యంలో శాస్త్రీయ సంగీతం ఎంతగానో ఆకట్టుకున్నాయి. నీరజా సుబ్రమణ్యం శిష్య బృందం చేసిన శ్రీనివాస కళ్యాణ నృత్య రూపకం, ఆదిత్య అష్టకం నృత్య రూపకం, దేవి స్తుతి నృత్య రూపకం ఎంతగానో అలరించాయి. ఈ నృత్య రూపక ప్రదర్శనలో చిరంజీవులు లావణ్య, శ్రీ హర్షిత, జాహ్నవి స్వేచ్ఛ, కే గాయత్రి, పి ఇంద్రజ, ఊర్మిళ, గ్రేస్సప్రియ, తదితరులు అద్భుతంగా నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. డా.శ్రీకాంత్ రఘుపాత్రుని శిష్య బృందం ఆధ్వర్యంలో ప్రేక్షకులను యోగా సహిత నృత్యాన్ని, ఆ విష్ణుమూర్తి 4వ అవతారం అయిన నరసింహా స్వామిని స్తుతిస్తూ కదిరి నృసింహుడు నృత్య రూపకం శక్తి స్వరూపిణి అయిన ఆ అమ్మవారిని స్తుతిస్తూ ఓంకార రూపిణి దేవీ స్తుతి రూపకం ప్రదర్శించారు. కల్లేపల్లికి సంప్రదాయం డైరెక్టర్ స్వాతి సోమనాథన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వివిధ ఆసనాలతో యోగ నృత్య రూపకం,, తిల్లాన పళ్లెంపై దీపాల డ్యాన్స్ ప్రత్యేక నృత్య కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.







## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీ

# విజేత విజయనగరం

రథసప్తమి వేడుకల్లో భాగంగా ఎన్.టి.ఆర్. మున్సిపల్ మైదానంలో 2, 3 తేదీలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. గుంటూరు, కడప, చిత్తూరు, నెల్లూరు, తూర్పు గోదావరి, విజయనగరం, కృష్ణా, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అనంతపురం, శ్రీకాకుళం-ఎ, శ్రీకాకుళం-బి జిల్లాలు నుండి పాల్గొన్నారు. సోమవారం నిర్వహించిన ఫైనల్స్ లో గెలుపొందిన విజయనగరం టీం మొదటి బహుమతి రూ.50 వేలు, శ్రీకాకుళం టీం రెండవ బహుమతి రూ.30 వేలు, కృష్ణా జిల్లాకు మూడవ బహుమతి రూ.20 వేలు అందజేశారు. ఫైనల్ మ్యాచ్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి తిలకించారు. ఈ కార్యక్రమంలో డిఎస్డీఓ శ్రీధర్, కార్యదర్శి పెంకి సుందరరావు, కోచ్ లు, తదితరులు పాల్గొన్నారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546